విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

పది ఫలితాలలో ప్రతిభ కనబరచిన జాహ్నవి

విశాలాంధ్ర - కావలి: స్థానిక పుల్లారెడ్డి నగర్ కు చెందిన వేముల వెంకట సాయి శ్రీ జాహ్నవి పదవతరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిందిది. స్థానిక శ్రీ చైతన్య పాఠశాల లో చదువుతున్న జాహ్నవి 583 మార్కులు సాధించి పలువురి ప్రశంసలు పొందింది. జాహ్నవి తండ్రి డాక్టర్ వి.వి.సునీల్ కుమార్ స్థానిక పిబిఆర్ విట్స్ ఇంజనీరింగ్ కాలేజీ లో వైస్ ప్రిన్సిపాల్ గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, గురువుల ప్రోత్సాహం, సాధన, క్రమశిక్షణ తోనే జాహ్నవి అత్యధిక మార్కులు సాధించానని తెలిపారు.

వరుస చోరీలతో ప్రజలు బెంబేలు

విశాలాంధ్ర - కావలి : పట్టణంలో జరుగుతున్న వరుస చోరీలతో పట్టణ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. నెల వ్యవధిలోనే కావలి ఒకటవ పట్టణ పోలిస్ స్టేషన్ పరిధిలో ఐదు చోరీలు జరగడం పోలీసులకు సవాల్ గా మారింది. తాజాగా పట్టణంలోని పాతవూరు ఈతముక్కలవారి వీధిలో వేముల మల్లిక్, నవీన ఇంట్లో దొంగలు చొరబడి తాళాలు పగలుకొట్టి నాలుగున్నర సవర బంగారం, రూ.25 వేలు నగదు అపహరణ చేశారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ చోరీ చేశారు. వరుస దొంగతనాలతో పట్టణ ప్రజలు బీతిల్లిపోతున్నారు. ఒకటవ పట్టణ పోలీసుల మీద కక్షగట్టి దొంగలు చోరీలు చేస్తున్నారేమో? అనే కోణంలో దర్యాప్తు చేపట్టవలసి ఉంది.

మెరిసిన భాష్యం విద్యార్థిని అక్షిత

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని గాయత్రీ నగర్ కు చెందిన పదవతరగతి విద్యార్థిని పిగిలి అక్షిత వర్ష యాదవ్ 591 మార్కులు సాధించి పట్టణంలో ఒక్కసారిగా మెరిసింది. అక్షిత స్థానిక భాష్యం స్కూల్ లో పదవతరగతి చదివింది. అక్షిత తండ్రి మనోహరం ప్రభుత్వ టీచర్ గా పనిచేస్తున్నాడు. ఉత్తమ మార్కులు సాధించిన అక్షిత ను ఆదివారం పలువురు అభినందించారు.

హాస్పిటల్ ప్రారంభోత్సవానికి మాలేపాటికి ఆహ్వానం

విశాలాంధ్ర - కావలి : హాస్పిటల్ ప్రారంభోత్సవానికి రావాలని పట్టణంలోని ప్రముఖ వైద్య నిపుణులు, ఎముకలు, కీళ్ల స్పెషలిస్ట్ డాక్టర్ ప్రవీణ్ ఆదివారం కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుని ఆహ్వానించారు. ఈనెల 17వ తేదీన స్థానిక క్రిస్టియన్ పేట మొదటి లైన్ లో ప్రవీణ్ హాస్పిటల్ నూతన ప్రారంభోత్సవానికి తప్పక రావాలని ఆయన ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి విచ్చేస్తానని సుబ్బానాయుడు ప్రవీణ్ కు తెలిపారు. ఈ నాయకులు మన్నవ రవిచంద్ర, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, 31వ వార్డు ఇంచార్జ్ మంచాల ప్రసాద్, రవి, ఉప్పాల మాలకొండయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.

పెంచలకోన బ్రహ్మోత్సవాలలో తాత్కాలిక హుండి లెక్కింపు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన క్షేత్రము లో స్వయంభువుగా వెలసిన పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో జరి గుతున్న 2023 వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 1 వ తేది నుండి 7 వ తేది వరకు జరు గు బ్రహ్మోత్సవాలలో 1 వ తేది నుండి 6వ తేది వరకు 6 రోజులకు ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండిల (క్లాత్ హుండీలు) లెక్కింపు ద్వారా ఇరవై నాల్గు లక్షలాఇరవై ఆరు వేలాఏడువందల యనబై రెండు రూపా యలు, మిక్స్‌డ్ బంగారు ఆభరణాలు 000.071.000గ్రాములు, మిక్స్‌డ్ వెండి ఆభర ణాలు కేజీ 2.900.000.గ్రాములు ఆ దాయం వచ్చింది. హుండీ లెక్కింపునకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి కె.జనార్ధన రెడ్డి, ధర్మ కర్తల మండలి సభ్యులు, ప్రధాన అర్చకులు సీతారామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, పెంచలకోన ఔట్ పోస్ట్ పోలీస్ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్, బ్యాంకు సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. హుండీ లెక్కింపునకు పర్యవేక్షణ నిమిత్తం పోరెడ్డి శ్రీనివాస రెడ్డి నెల్లూరు జిల్లా ఎండోమెంట్స్ అధికారి హాజరయ్యా రు. హుండీల ద్వారా వచ్చిన మొత్తంను ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు పెంచల కోన బ్రాంచ్‌కు జమ చేశారు. శనివారం భక్తులు అధికంగా రావడం వల్ల శాశ్వత హుండీలు లెక్కించ లేకపోయారు. ఆలయ పాలకవర్గ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, ఆలయ అసిస్టెట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు.

నేడు, రేపు గడప గడప కార్యక్రమం

విశాలాంధ్ర-కలువాయి: మండలంలోని చీపినాపి, పర్లకొండ గ్రామాలలో సోమవారం, మంగళవారం తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహి స్తారని ఎంపిడివో అప్పాజీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్ర మానికి చీపినాపి సచివాలయం సిబ్బంది, మండలస్థాయి అధికారులు పాల్గొనాలని సూచించారు.

బియ్యం, నిత్యావసర వస్తువులు వితరణ

విశాలాంధ్ర - కావలి : స్థానిక అతిధి హోటల్ నిర్వాహకులు అర్వపల్లి నాగరాజ - సృజన దంపతుల పెళ్లి రోజు సందర్భం గా కావలి పట్టణ పరిసర ప్రాంతమైన ముసునూరు ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటూ రోడ్డు ప్రమాదంలో గాయపడి పూర్తిగా మం చానికే పరిమితమైన జి.వినీత్ కు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా ఆదివారం నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం వితరణ చేశారు. ఈ సందర్భంగా వినీత్ తల్లిదండ్రులు సాగర్ - చామంతి మాట్లాడుతూ తమ కుమారుడు పరిస్థితిని గుర్తించి సహాయం అందజేసిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో తన కుమారుడు వినీత్ తీవ్రంగా గాయపడి వెన్నుపూస విరిగి అరికాళ్ళ వరకూ స్పర్శ కూడా కోల్పో యాడని, చెన్నై విజయ హాస్పటల్ నందు ఇప్పటివరకూ 24 లక్షల వరకూ అప్పులు చేసి వైద్యం చేయించామని, కానీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ బిడ్డకు వైద్యం చేయించుకోవడానికి మనసున్న దాతలు ముందుకు రావాలని కోరారు. తమ బిడ్డకు సాయం చేయదలచిన వారు 7981375857 నంబర్ కు సంప్రదించి సహాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ ఈనాటి దాతలు అర్వపల్లి నాగరాజ - సృజన దంపతులు పెళ్లి రోజు సందర్భంగా వృధా ఖర్చులు చేయకుండా ప్రమాద బాధితుడికి బియ్యం, నిత్యావసర వస్తువులు వితరణ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ విక్టర్, తదితరులు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : పట్టణ 39వ వార్డు టిడిపి అధ్యక్షులు తోట కళ్యాణ్ రావు కుమార్తె తోట లక్ష్మి కీర్తన ఓణీల ఫంక్షన్ కార్య క్రమంలో కావలి నియోజక వర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హాజరై పాపను ఆశీర్వదించారు. అనంతరం కావలి నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షురాలు కొల్లూరు అశ్విని నివాసానికి వెళ్లి కాసేపు కుటుంబ సభ్యులతో మాట్లాడారు. నియోజకవర్గంలో ఎస్సీలపై జరుగుతున్న దాడులను అరికట్టే విధంగా ప్రణాళికలు రూపొందించాలని ఈ సందర్భంగా చర్చించారు. అనంతరం స్థానిక వాయు నందన ప్రెస్ వీధిలోని శ్రీనివాస కళ్యాణమండపంలో జరుగుతున్న కావలి పట్టణ 18వ వార్డుకు చెందిన కొత్తపల్లి రామకృష్ణ - జోష్నల కుమారుడు ఉపనయన కార్యక్రమంలో సుబ్బానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో కాసేపు సరదాగా మాట్లాడారు. అనంతరం స్థానిక వాయునందన ప్రెస్ వీధిలోని ఏఎన్ఆర్ కళ్యాణ మండపంలో జరుగుతున్న కావలి పట్టణ 22వ వార్డు టిడిపి కుటుంబ సభ్యుడైన సుభాని కుమార్తె వివాహంలో సుబ్బానాయుడు పాల్గొని వరుడిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, మాజీ కౌన్సిలర్ మలిశెట్టి విజయలక్ష్మి, రాష్ట్ర పార్టీ తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుందుర్తి కిరణ్ కుమార్, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పోతుగంటి శ్రీకాంత్, అశ్విని, నాగూర్, శీను, లక్ష్మి, రాజా, మనోజ్, శాసం హరి, సువర్ణ లక్ష్మి, లక్ష్మి, మునిస్వామి, సుబ్బారావు, జిల్లా మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ షేక్ రఫీ అహ్మద్, పటాన్ అమీర్ ఖాన్, ఏడు కొండలు, వసంత్, భారీసంఖ్యలోముస్లింయువకులు పాల్గొన్నారు.

గిరిజనుల కోసం ఈ వైసీపీ ప్రభుత్వం ఏం చేసింది?

- సబ్ ప్లాన్ నిధులు సైతం దారి మళ్లిస్తున్నారు
- నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : గిరిజనుల కోసం ఈ వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందని నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ప్రశ్నించారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో సుబ్బానాయుడు ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు మొగిలి కల్లయ్య మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఎస్టీలను గాలికి వదిలేసారని, వారంటే ఎందుకింత చిన్నచూపో అర్థం కావడం లేదన్నారు. రాష్ట్రంలో వైసిపి దుష్ట పాలన కొనసాగిస్తున్నారని, సైకో జగన్ పాలనకు స్వస్తి పలికే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. గిరిజనులు అభివృద్ధి చెందాలంటే ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. అనంతరం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ సుబ్బానాయుడు మాట్లాడుతూ గిరిజనులకు ఈ ప్రభుత్వం ఏమి చేసిందో ఈ నెల 12న కావలి కి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి తెలపాలన్నారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యలు సృష్టించిన ఘనత జగన్ దేనని తెలిపారు. గిరిజనులపై దాడులు సృష్టిస్తూ, వారి జీవితాలను

అధోగతిపాలు చేస్తున్న ఈ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. సబ్ ప్లాన్ నిధులు సైతం పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. టిడిపి హయాంలో గిరిజనుల కోసం లోన్లు, మర బోట్లు, ఎన్నో రకాలైనటువంటి ఉపాధి కల్పనకు రూపకల్పన చేస్తే, ఈరోజు అటువంటి పథకాలన్నీ రద్దుచేసి ఎస్టీల పొట్ట కొడుతున్నారని ఎద్దేవా చేశారు. గిరిజనులకు అండగా ఉండే ఏకైక ప్రభుత్వం టిడిపి అని, రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టిడిపి ఎస్టీ ముఖ్య నాయకులు ఆవుల సురేష్, పొట్లూరి వెంకటేశ్వర్లు, రావూరి రాధమ్మ, టిఅనురాధ, మొగిలి విజయ్ కుమార్, మొగిలి సుబ్రహ్మణ్యం, కళ్యాణ్ పాల్గొన్నారు.

56వ సారి రక్తదానం చేసిన ఆర్టీసీ ఉద్యోగి

విశాలాంధ్ర - కావలి : ఎపియస్ ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కొర్లు రవి కుమార్ ఆదివారం రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో 56 వ సారి రక్తదానం చేసారు. ఈ సందర్భంగా పలువురు రవికుమార్ ను అభినందించారు. కావలి రెడ్ క్రాస్ చైర్మన్ దాకారపు రవిప్రకాష్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగి రవికుమార్ స్వయం ప్రేరణతో, ప్రతీ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తుంటారని అన్నారు. అంతేకాక నేత్రదానం, అవయవదానం ల గురించి అవగాహనా కార్యక్రమాలు, పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు పంపిణీ చేస్తుంటారని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో ఢిల్లీకి చెందిన సులభ్ కాంప్లెక్స్ కార్మికులను దత్తత తీసుకుని ప్రతిరోజూ భోజన వసతి కల్పించారని వివరించారు. ఈ సందర్భంగా రవికుమార్, 6వ సారి రక్తదానం చేసిన అతని కుమారుడు కొర్లు వెంకట చిరంజీవి లను రెడ్ క్రాస్ సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమం లో మధుసూర్య, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న పలువురిని పరామర్శించిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామానికి చెందిన కాటంగారి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో నెల్లూరు లోని నారాయణ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న నేపథ్యంలో కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదివారం హాస్పిటల్ కి వెళ్లి ఆయనను పరామర్శించారు. త్వరగా కోలుకునే విధంగా మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు. దగదర్తి గ్రామానికి చెందిన వినుకొండ మనోహరరావు కుమారుడు అనారోగ్యంతో నెల్లూరులోని నారాయణ ఆసుపత్రి నందు చికిత్స పొందు తున్న నేపథ్యంలో వారిని కూడా పరామర్శించారు. వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు.

9న ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని క్రిస్టియన్ పేట మూడవలైన్ లోని శ్రీధర్ మల్టీస్పెషాలిటీ హాస్పటల్ లో ఈనెల 9 వతేది మంగళవారం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు రెండు నెలలు, మూడు నెలల చిన్నారులకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీధర్ ఆదివారం తెలిపారు. డాక్టర్ వసుమతి వేదాంతం నేత్రాలయ హస్పటల్ చెన్నై వారి ఆధ్వర్యంలో రెండు నెలల నుంచి మూడు నెలల పిల్లలకు బరువు తక్కువ, రోజుల తక్కువ పుట్టిన పిల్లలకు కంటి చూపు ఉందా? లేదా? అని రెటీనా టెస్ట్ ద్వారా వైద్యపరీక్షలు నిర్వహించబడునని తెలిపారు. ఈ పరీక్షలు నిర్వహించిన అనంతరం వైద్యం అవసరమైన వారికి తెల్లరేషన్ కార్డు ఉంటే వీలైనంత తక్కువ ఖర్చుతో లేజర్ ట్రీట్మెంట్ అందించబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం పిడూ రులోని పిడూరు మెట్టలో మండల స్థాయికి టోర్నమెంట్ ఆదివారం ప్రారంభించారు. ఆర్టి ఆర్ బ్రదర్స్ ఆడిపూడి క్రికెట్ ట్రోన్మెంట్ పేరుతో ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను రవితేజ రెడ్డి కేక్ కట్ చేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో మెలగాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి గొడవలు లేకుండా మండల స్థాయి క్రీడాకారులు టోర్నమెంట్ను కొనసాగించేందుకు సహకరించాలని కోరారు. ప్రతి సంవత్సరం ఈ టోర్నమెంట్ జరిపేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. గవర్నమెంట్ నిర్వహణకు సహకరించిన ఆర్గనైజర్స్ పెద్దలు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషంగా ఉంది అన్నారు. మొదటి బహుమతి 15000, రెండో బహుమతి 10000 నిర్ణయించడం జరిగిందన్నారు. క్రీడాకారులు ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొని టోర్నమెంట్ విజయ వంతం చేయాలని కోరారు. టోర్నమెంట్లో 35 జట్లు మండల వ్యాప్తంగా పాల్గొన్నాయని అన్నారు. అనంతరం అందరు కలిసి టోర్నమెంటును ప్రారంభించారు.

బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు-తాగి వస్తే ఉపేక్షించవద్దు
- ఆర్డిఓ మలోలా

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఈనెల 10వ తేదీ నుండి జొన్నవాడ గ్రామంలో పినాకిని నది తీరాన కొలువైన మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి వార్షిక బ్రహ్మోత్సవాలకు పకడ్బం దీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్డిఓ మలోలా పేర్కొన్నారు. శనివారం ఆయన జనవరిలోని టూరిజం బంగ్లాలో చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు, ట్రస్ట్ బోర్డు సభ్యులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి సంవత్సరం జరిగే వార్షిక బ్రహ్మోత్స వాలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రతి శాఖ సమన్వయతో పనిచేసే ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. నా దగ్గిర సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. వసతి భోజన ఏర్పాట్లు సజావుగా చేయాలన్నారు. పెన్నా నదిలో సుడిగుండాలు అధికంగా ఉంటాయని, హెచ్చరిక బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీ అధికారులు పారిశుధ్యం పై దృష్టి సారించాలన్నారు. పంచాయతీ అధికారులు దేవస్థానం కలిసి పారిశుధ్యాన్ని పర్య వేక్షించాలన్నారు. తాగి వస్తే ఎవరిని ఉపేక్షించవద్దని పోలీసులకు సూచించారు. ప్రతి వాహనాన్ని తరవుగా పరిశీలించి పంపాలన్నారు. చైర్మన్ పుట్టా మాట్లాడుతూ తన పూర్వ జన్మ సుకృతం అమ్మవారికి సేవ చేయడం అన్నారు. భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లపై దృష్టి సారించామన్నారు. బ్రహ్మోత్స వాలు జరుగు సమయంలో రెండు పూటలా నిత్యాన్న దానాన్ని పెద్ద ఎత్తున భక్తులకు అన్నదానం నిర్వహిం చనున్నామన్నారు. ఎటువంటి అపశృతి జరగ కుండా నదిలో బారీకేడ్స్ సైతం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు తిరువాయి పాటి నందకుమార్ ముంగర శివకుమార్, చైర్ పర్సన్ మోర్ల సుప్రజా బుచ్చి నగర పంచాయతీ కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ ఎస్సై వీర ప్రతాప్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయం సాధించాలని సైకిల్ యాత్ర

విశాలాంధ్ర - కావలి: కర్ణాటక రాష్ట్రంలోని అ సెం బ్లీ ఎన్నికల్లో కాంగ్రె స్ విజయాన్ని ఆకాం క్షిస్తూ కావలి పట్ట ణానికి చెందిన సీనియర్ కాంగ్రె స్ కార్యకర్త కుంతూరు శ్రీనివాసులు చిత్తూరు జిల్లాలోని కాణిపాకం వినాయక స్వామి ఆశీస్సుల కోసం ఆదివారం కావలి నుండి సైకిల్ యాత్ర చేపట్టాడు. ముందుగా కావలి పట్టణంలోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీను మిత్రబృందం షేక్ ఛానా, షేక్ బాదుల్లా, నజీర్, షాహిర్, షఫీ, జిలానీ, గౌస్ బాషా, కరిముల్లా తదితరులు పాల్గొని సైకిల్ యాత్ర దిగ్విజయంగా పూర్తి చేయాలని, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు.

రెవెన్యూ అధికారుల వల్లే మామిడి తోట నరికివేత

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ప్రభుత్వం ఇచ్చిన భూమిలో గత 15 సంవత్సరా లుగా మామిడి చెట్ల సాగు చేసుకుంటూ జీవిస్తు న్నామని ప్రస్తుత రెవెన్యూ అధికారుల నిర్వాకం వల్ల ఏఎస్ పేటకు చెందిన వ్యక్తి మామిడి చెట్లు నిలువునా కోసి తమకు అన్యాయం చేశారని బాధిత రైతు మద్దు జ్యోత్స్న ఆవేదన వ్యక్తం చేశారు. ఆ మేరకు రైతు జ్యోత్స్న ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వం ఇచ్చిన భూమిలో మామిడి చెట్ల సాగు చేసుకుం టున్నామన్నారు. పేద దళితురాలినైన తన పొలంలో కాపు కాస్తున్న మామిడి చెట్లను ప్రస్తుత తహశీల్దార్ తమకు అన్యాయం జరిగేలా చేశారన్నారు. గతంలో ఏ తాసిల్దార్ కూడా ఇలా చేయలేదన్నారు. 15 ఏళ్లుగా తమ సాగులో ఉన్న భూమిని ఎవరో సక్రమంగా రికార్డులు లేని వ్యక్తులు వచ్చి ఇప్పుడు కాగితాలు చూపిస్తే వారికి ఎలా భూమి వస్తుందని తెలిపారు. భూమి సాగు చేయని వారికి ప్రభుత్వ భూములు ఎలా ఇస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. ఎంతో కష్టపడి చెట్లు పెంచుకొని ఫలితం అనుభవిస్తున్న సమయంలో నిర్దాక్షిణ్యంగా చెట్లు నరికి వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తమకు నష్టపరిహారం కట్టించాలని కోరుతున్నారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

రూ.18300 నగదు స్వాధీనం

విశాలాంధ్ర-లింగసముద్రం : మండల పరిధిలో తిమ్మిరెడ్డి పాలెం గ్రామ సమీపంలో చిల్ల చెట్ల పొదలలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం అందుకున్న ఎస్సై ఆవుల వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి పేకాట శిబిరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న 8 మంది పేకాట రాయుళ్లను అదుపులో తీసుకుని వారి నుండి రూ.18,300 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

రాష్ట్ర పరిశ్రమలు తెలంగాణకు పరార్: టిడిపి

విశాలాంధ్ర -ఉదయగిరి: ఆంధ్ర ప్రదేశ్ లో టిడిపి ప్రభుత్వ హయాంలో నెల కొన్న పరిశ్రమలు తెలంగాణకు పారిపోతు న్నాయని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ పేర్కొన్నారు . ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడంతో దేశంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన అమర్ రాజా బ్యాటరీ కంపెనీ తెలంగాణకు వెళ్లిపోయిందన్నారు. అక్కడ 9500 కోట్ల రూపాయలతో పెట్టుబడి పెట్టి పదివేల ఉంది నిరుద్యో గులకు ఉద్యోగ అవకాశాలు కల్పన కల్పిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నైతిక చర్యలు కారణంగానే కంపెనీలు రాష్ట్ర వదిలి పారిపోతున్నాయని ఎద్దేవ చేశారు. ఎదవ చేశారు రాష్ట్రానికి కొత్త పరిశ్రమంలో వచ్చే అవకాశం లేదనిరాష్ట్ర ప్రభుత్వం మంత్రులు కక్ష సాధింపు చర్యలు కారణంగా అనేక రకాల పరిశ్రమలు రాష్ట్రాన్ని వదిలిపోయాయని అన్నారు. దీంతో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయి యువకుల్లో నిరాశ నిస్పృహ నెల కుంద న్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రానికి కోట్లాది రూపాయల కంపెనీలు వచ్చాయి అన్నారు. ఈ ప్రభుత్వంలో ఉన్న పరిశ్రమలు పక్క రాష్ట్రానికి పోతున్నా యన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పరిశ్రమ లకు చేయూత ఇవ్వాలని ఆయన కోరారు.

బ్రహ్మోత్సవాలలో భక్తులకు వైద్య సేవలు

విశాలాంధ్ర-రాపూరు: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన బ్రహ్మోత్స వాలు మొదలై నప్పటి నుండి శనివారం వరకు వచ్చిన భక్తుల ఆరోగ్య రక్షణకు డాక్టర్ కందు కూరు కృష్ణయ్య- రామ సుబ్బ మ్మల జ్ఞాపకార్థం ఉచిత మెగా వైద్య శిబిరం,ఉచిత మందులు పంపిణీ డాక్టశర్ కందుకూరు కృష్ణయ్య, కుమారులు, డాక్టర్లు, కందుకూరు చంద్రశేఖ ర్, కందుకూరు మ స్తాన్ బాబులు వారి తండ్రి ఏర్పాటు చేసిన పెంచల కోన బ్రహ్మోత్సవాలలో కొన్ని సంవత్సరా లనుండి ప్రతి సంవ త్సరం నిర్వహిస్తూ వారి తండ్రి మరణానంతరం వారి జ్ఞాప కార్థం నిర్వహిస్తూ చివవరిరోజు బ్రహ్మోత్సవాల కు ప్రత్యేకంగా విధి నిర్వహణలో వెంకటాచల మండలం పూడి పర్తి దేవాలయం ఈఓ బండి రవీంద్రారెడ్డి వైద్య పరీక్షలు చేయించు కున్నారు.

పెంచలకోన బ్రహ్మోత్సవాలలో ఆదాయం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన క్షేత్ర బ్రహ్మోత్సవాలు ఈనెల 01 నుండి 07వరకు జరిగిన శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్స వాల్లో వివిధ టికెట్ల రూపంలో వచ్చిన ఆదాయం ప్రత్యేక దర్శ నం రూ25, రూ.49,575లు, శీఘ్ర దర్శనం రూ.100వి రూ.3,45400లు, తలనీలాలు రూ.25 ద్వారా రూ.4,02,850 ఆదాయం వచ్చింది. , స్వామి వారి ప్రసాదాలు (లడ్డూరూ.15, పులిహోర రూ.10) రూ.18,10,395 ఆదాయం, శ్రీ స్వామి వార్ల కల్యాణ చదివింపులు రూ.1,23,938లు, తాత్కా లిక షాపులు లీజు (1.5.2023 నుండి 25.06.2023 వరకు) రూ.16,68,000 లు, క్లాత్ హుం డీలు మాత్రమే రూ.24,26,782లు, (పర్మినెంట్ హుండీ లు లెక్కించవసి ఉంది) ఈ మొత్తం కలిపి రూ.68, 26,940 ఆదాయం వచ్చిందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ , కార్యనిర్వహణ అధికారి కె. జనార్ధన రెడ్డి తెలిపారు.

వికాస్ ఆరోగ్య దీపిక మందుల పంపిణీ



విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: వికాస్ ప్రజా హి త సేవాసమితి ఆధ్వర్యంలో ప్రవేశపె ట్టిన వికాస్ ఆరోగ్య దీపిక పథకం కింద ఉచితంగా పేదలకు మందు లు పంపిణీ బాలాజీ నగర్ లోని వికాస్ ప్రజాహిత సేవాసమితి కార్యాలయంలో నిర్వహించారు. 16 వ విడతగా జరిగిన ఈ కార్యక్రమంలో వికాస్ ఆరోగ్య దీపికకు చేయూత నందించిన దాత శాసనసభ్యులు పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ పేరు మీదుగా వికాస్ ప్రజాహిత సేవాసమితి వ్యవస్థాపకులు కర్తం ప్రతాప్ రెడ్డి పేదలకు ఉచితంగా మందుల అందించారు. ఈ సందర్భం గా కార్పొరేటర్ కర్తం మాట్లాడుతూ ప్రతి నెల50 వేల రూపాయల విలువ చేసేమందులను పేదలకు ఈ పథకం కింద అందిస్తున్నామని, పేదల ఆరోగ్యం కోసం గత సంవత్స రం12 ఫిబ్రవరి, శాసన సభ్యులు పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఈ మంచి కార్యక్రమానికి అనిల్ కుమార్ యాదవ్ నాలుగు నెలల మందులు ఉచితంగా అందించ డానికి రెండు లక్షల రూపాయలు విరాళం అందించారని తెలుపుతూ వారికి ధన్యవాదాలు తెలిపారు. మరింతగా దాతలు ముందుకు వచ్చి ఈ మంచి కార్యక్రమానికి సహకారం అందించి, చేయూత నివ్వాలని విజ్ఞప్తి చేశారు.

భక్తిశ్రద్ధలతో నరసింహస్వామి జయంతి వేడుకలు

- హాజరైన వేలాదిమంది భక్తులు - స్వామి ఆదాయం రూ.17,79,351



విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిజయంతి సందర్భంగా వేలాదిమంది భక్తులు దేవస్థానంను దర్శించుకు నేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దేవస్థానం అధికారులు అన్ని వసతులు కల్పించారు. భక్తలకు ఎలాంటి అసాంఘిక చర్యలు జరగకుండా కందుకూ రు డిఎస్పీ డి. రామచంద్ర, గుడ్లూరు సి ఐ సుబ్బారావు పర్య వేక్షణలో వలేటివారిపాలెం ఎస్ఐ.బి.బాలుమహేంద్ర నాయక్ పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ రోజు భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవస్థానం ను ఆదాయం 17,79,351 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ 12,100 రూపాయలు, కుంకుమార్చన ద్వారా రూ .28, 520, తలనీలాల ద్వారా రూ.87,100లు, వాహన పూజలద్వారా రూ.4,740, ప్రత్యేక దర్శనం ద్వా రా రూ.4,75,900, స్థల పురాణం ద్వారా రూ .780, రూము అద్దెలు ద్వారా రూ.22,150, కవర్లు ద్వారా రూ.12,600, లడ్డూ ప్రసాదం ద్వారా 2,78,880 రూపాయలు , ఇతర విరాళాలు ద్వారా రూ.40,732 వివాహాల ద్వారా రూ.1,000, మొత్తం 17,79,351రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

హైలెవల్ కెనాల్ నిర్వాసితులను అన్ని విధాలా ఆదుకుంటాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: హైలెవల్ కెనాల్ నిర్మాణంలో భూములు, స్థలాలు కోల్పోయి పరిహారం, ఇతర సమస్యలు తెలుపుతున్న గ్రామస్తులందరి సమస్యలను పరిష్క రించి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మర్రిపాడు మండలం పడమటినాయుడుపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.అనంతరం గ్రామంలో ముమ్మరంగా పర్యటించిన ఎమ్మెల్యే ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ముఖ్యంగా గ్రామస్తులు హైలెవల్ కెనాల్ నిర్మాణంలో తమ పొలా లు, స్థలాలు ముంపు నకు గురవుతున్నాయని, ఏళ్లు గడుస్తున్నా ఇంత వరకు పరిహారం అందలేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అంతేకాక రెవెన్యూ రికార్డుల్లో తమ పేర్లు కాకుండా వేరేవారి పేర్లు నమోద య్యాయని అధికారులుతెలుపుతున్నారని, ఈ సమస్యలను పరిష్కరించాలని ఆయనకు విన్నవించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్రెడ్డి మాట్లాడుతూ హైలెవల్ కెనాల్ నిర్మాణం 1, 2 ఫేజ్ లలో జరుగుతుందని, గత ప్రభుత్వ

హయాంలో ఈ పనులు సాగక ఏళ్లు గడిచిపోయాయని, ప్రస్తుతం ఫేజ్ 2లో పనులు జరుగుతున్నా యని వివరించారు. రైతుల వద్ద నుంచి భూముల హైలెవల్ కెనాల్ నిర్మాణ పనుల కోసం తీసుకున్నారని, ఆ పరిహారం విషయమై చర్చిస్తామన్నారు. హైలెవల్ నిర్మాణంలో రోడ్ల నిర్మాణాలు సైతం జరగడం లేదని, ఈ విషయమై జిల్లా కలెక్టర్ ను కలిసి విషయాన్ని వివరిం చామ న్నారు. వచ్చే నెలలో స్పెషల్ కలెక్టర్ తో కలసి గ్రామంలో పర్యటించి గ్రామస్తుల సమస్యలన్నింటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, మర్రిపాడు మండలంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామ ప్రజలను సాధ్యమై నంత త్వరగా వేరే ప్రాంతానికి తరలించి వారికి అవసర మైన మౌలిక వసతులు కల్పించి సమస్యలను పరిష్కరిస్తామని వివరించారు.

సివిల్స్ సాధించడమే లక్ష్యం: ఖ్యాతీ శ్రీధరి

విశాలాంధ్ర - నెల్లూరు: పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 589 మార్కులు సాధించి వెంకటగిరి టౌన్ ఫస్ట్, గూడూరు డివిజన్ పరిధిలోని గూడూరు, నాయుడుపేట, సూళ్లూరు పేట, వెంకటగిరి నారాయణ బ్రాంచీలలో డివిజన్ ఫస్ట్ సాధించిన తాళ్లూరు ఖ్యాతీ శ్రీధరి జీవితంలో సివిల్స్ సాధించడమే తన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులైన తన తల్లిదండ్రులు తాళ్లూరు శ్రీనివాసులు అన్నపూర్ణ, నారాయణ విద్యా సంస్థల ఉపాధ్యాయులు అంద రూ ఇచ్చిన ప్రోత్సాహం తో తాను ఈ విజయం సాధించడం పట్ల తనకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

పెంచలకోన బ్రహ్మోత్సవాలలో అత్తారింటికి పెనుశిలనరసింహ స్వామి

విశాలాంధ్ర- రాపూరు:రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన లో వెలసిన పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మో త్స వాలు చివరి రోజైన ఆదివారం పెంచల కోన క్షేత్రం నుండి గోనుపల్లిలోని అత్త ఇళ్లయిన యానాది కాలనీలోకి మధ్యాహ్నం 12 గంటలకు చెరుకుంటారు. సాయం త్రం 7 గంటలకు అత్త ఇంటి వద్ద నుండి గోనుపల్లిలో గ్రామో త్సవం నిర్వహించి గోనుపల్లి దేవాలయం లో ఉత్సవ మూర్తు లను కొలువు తీర్చారు. ప్రధాన అర్చకులు, వేదపండితులు, అర్చకులు మంత్రోచ్ఛారణల తో మేళ తాళాల మధ్య అత్యంత వైభవంగా ఎన్నడూ లేని విధంగా బ్రహ్మోత్సవాలు, ఆలయ పాలకవర్గ చైర్మన్ చెన్ను తిరు పాల్ రెడ్డి, ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వ హణ అధికారి కోవూరు జనార్ధన రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. గోనుపల్లిలో ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు.

ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో కోటంరెడ్డి సోదరులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని ఆమంచర్ల గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టిడిపి జిల్లా నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి హాజరయ్యారు. విగ్రహ మహోత్సవం అత్యంత వైభవంగా సాగింది. అంతకు ముందు స్వామిని దర్శించు కుని కోటంరెడ్డి సోదరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమంచర్ల గ్రామ పెద్దలు, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత హోమియో వైద్య శిబిరం

విశాలాంధ్ర - నెల్లూరు: గౌతమ బుద్ధ వాకర్స్ వ్యవస్థపాక అధ్యక్షులు ఆరవ రాయప్ప అధ్యక్ష తన ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ యశోదర వాకర్సుకు ఉచిత పరీక్ష లు చేసి మందులు అందించారు. డాక్టరును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ నీలిశెట్టి రమేష్ ,రామమోహన్ ,దర్శి శరత్ , ప్రసాద్ వాకర్స్ పాల్గొన్నారు.

కళ్యాణోత్సవ ఏర్పాట్లు భేష్: ఎంపీ ఆదాల

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: వేదగిరి లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణోత్సవ ఏర్పాట్లు చక్కగా ఉన్నాయని ఎంపీ ఆదాల కితాబును ఇచ్చారు. నరసింహకొండలో వేదగిరి లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణోత్సవాన్ని పురస్క రించుకొని ఆయన ఇక్కడికి వచ్చి స్వామికి పూజలు జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తుల కోసం దేవస్థానం చక్కని ఏర్పాట్లు చేసిందని ప్రశంసించారు. రాష్ట్రం భవిష్యత్తు బాగుండాలని ఆ దేవుని ప్రార్థించినట్లు తెలిపారు. వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ సురేందర్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ విజయకుమార్ రెడ్డి, జడ్పిటిసి మల్లు సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్ నూనె మల్లికార్జున యాదవ్, మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్య, వైసీపీ నేతలు వైవిరామిరెడ్డి, పెంచల్ రెడ్డి పాల్గొన్నారు.

మేడే దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని అంక భూపాలపురం గ్రామంలోని ఎస్. సి కాలనీ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలు జరిగాయి. ఎస్.సి కాలనీ యువకులు కొత్తగా జెండా దిమ్మె ను నిర్మించి సిఐటియు జెండాను భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు మంగి. లాజర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు గుండ్లతోటి మాధవమూర్తి, మండల కార్యదర్శి పివి రామారావు,సీఐటీయూ జిల్లా నాయకులు జీవీబీకుమార్ మాట్లాడారు. ఎనిమిది గంటలకు చికాగో నగరంలో రక్తం చిందించి కార్మికులు చేసిన పోరాటాన్నిగుర్తు చేశారు. నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని మార్చి కార్మికులతో 12 గంటల 14 గంటల పని చేపిస్తూ శ్రమ దోపిడీ చేస్తుందని విమర్శించారు. ఎనిమిది గంటల పనిదినం కోసం మేడే స్ఫూర్తితో పోరాటం చేయాలని తెలిపారు. కార్మికుల శక్తిని చాటాలని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చి కార్మికుల హక్కులను నిర్వీర్యం చేస్తుందని పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం సిఐటియు ఆధ్వర్యంలో కృషి చేయాలని కోరారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కార్యదర్శి సాదు చెన్నకేశవులు, కెవిపిఎస్ మండల అధ్యక్షులు మంగి జక్రయ్య, సిఐటియు మండల నాయకులు పర్రె. భాస్కరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు డి.యం రాయుడు, ఎం.ఆశీర్వాదం, కెవిపిఎస్ నాయకులు గల్లా మాలాద్రి, మంగి. సాల్మన్, డొక్కా నరసయ్య, దానియేలు, పేరయ్య పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామంగా తోడేరు: మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: స్వగ్రామం తోడేరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి కాకాణికి ప్రజలు జననీరాజనాలు పలికారు. తమ గడప తొక్కిన తమ గ్రామ బిడ్డకు ఎదురేగి ఘన స్వాగతాలు పలికారు. గ్రామంలో ఏ ఒక్కరిని మరిచిపోని మంత్రి కాకాణి, ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ, వారితో ముచ్చటిస్తూ.. వారి యోగక్షేమాలు తెలుసుకున్న తీరు గ్రామ ప్రజలపై ఆయనకున్న అభిమానం, ఆప్యాయతకు నిదర్శనంగా నిలిచింది.ఆదర్శ గ్రామంగా తోడేరు గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రికాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం సాయంత్రం సర్వేపల్లి నియోజకవర్గంపొదలకూరు మండలంలోని తన స్వగ్రామమైన తోడేరులో గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా పర్యటించిన మంత్రికి గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారుగ్రామంలోని గిరిజన కాలనీలో గడపగడపకు వెళ్లిన మంత్రి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఆయా కుటుంబాలు పొందిన లబ్దిని తెలుసుకుని,ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయాఅని ఆరా తీశారు. ప్రతి గడపలోనూ మంత్రికి ప్రజలు ఎదురేగి ఘన స్వాగతం పలుకగా, మంత్రి కూడా ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరించి, మమేకమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ గ్రామాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేశామని, అయినా ప్రతి ఒక్కరిని పలకరించాలి, వారికి ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకోవాలి అనే ఉద్దేశంతో గడపగడపకు మన కార్యక్రమాన్ని గ్రామంలో చేపట్టినట్లు చెప్పారు. స్వగ్రామమైన తోడేరు అభివృద్ధిపై తమ తండ్రి ప్రత్యేక దృష్టి సారించారని, ఆయన స్ఫూర్తితో జిల్లా పరిషత్ చైర్మన్ గా తన కనీస బాధ్యతగా గ్రామాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేశానని చెప్పారు. గ్రామంలో రోడ్లు, డ్రైన్లు, అంగన్వాడి భవనం, మసీదు, రామాలయం, జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, స్మశాన వాటికలు, తాగునీటి సౌకర్యం ఇలా అన్ని వసతులు సంపూర్ణంగా సమకూర్చినట్లు మంత్రి పేర్కొన్నారు. గ్రామానికి నిరంతరం విద్యుత్ సదుపాయం కల్పించాలనే ఉద్దేశంతో ప్రస్తుతం రూ. 2.60 కోట్లతో 33 కెవి సబ్ స్టేషన్ ను ప్రారంభించామని చెప్పారు. గ్రామస్తుల సహాయ సహకారాలు, అండదండలతో మంత్రి స్థాయికి తాను ఎదిగానని, ఎల్లప్పుడూ గ్రామ అభివృద్ధికి పనిచేయడం తన బాధ్యతగా ఆయన చెప్పారు. గ్రామంలోని గిరిజనులకు ఇళ్లను నిర్మించి ఇచ్చేందుకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రభుత్వ సాయంతోపాటు, తన సొంత నిధులు వెచ్చించి గిరిజనులకు ఇళ్లను నిర్మించి ఇస్తానని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. తమ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలిచిన గ్రామ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

తోడేరు పరిసర ప్రాంత రైతుల, ప్రజల సుదీర్ఘ కల నెరవేరింది..

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంతో తోడేరు పరిసర ప్రాంత రైతుల, ప్రజల సుదీర్ఘ కల నెరవేరిందని రాష్ట్ర వ్యవసాయ సహకార , మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి అన్నారు. పొదలకూరు మండలం తోడేరు గ్రామంలో 2 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో ఏపీఎస్పి డిసిఎల్ సంస్థ నిర్మించిన 33/11కె.వి విద్యుత్ ఉప కేంద్రాన్ని మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి ,తిరుపతి పార్లమెంటు సభ్యులు ఎం గురుమూర్తి, ఎమ్మెల్సీ మేరుగ మురళి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాని మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సబ్ స్టేషన్ నిర్మాణం వల్ల తోడేరు చుట్టుపక్కల గ్రామాల రైతులకు, గృహ అవసరాలకు ఎంతో ఉపయోగ పడు తుందని మంత్రి పేర్కొన్నారు. దీనికి నిధులు మంజూరు చేసిన అప్పటి మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. విద్యుత్ శాఖఅధికారులు రికార్డు సమయంలోదీనిని పూర్తి చేసి ప్రజలకు అందజేశారన్నారు.తన తండ్రి ద్వితీయ వర్ధంతి సందర్భంగా సబ్ స్టేషన్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. తన తండ్రి రమణారెడ్డి 18 సంవత్సరాలు సమితి ప్రెసిడెంట్ గా, తన తల్లి 25 సంవత్సరాలు గ్రామ సర్పంచిగా ఎంతో అభివృద్ధి చేశారన్నారు. గ్రామంలో ఇంకా మిగిలిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి జడ్పీ చైర్మన్ గా ,రెండుసార్లు ఎమ్మెల్యేగా ,రాష్ట్ర మంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అవకాశం కల్పించారని ఆయన అన్నారు. గ్రామంలో మంచి పాఠశాల, అంగన్వాడీ కేంద్రం గ్రామ సచివాలయం ,పశు వైద్యశాల, ఆర్ఓ ప్లాంట్, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తదితర పనులు ఇతోధికంగా చేపట్టడానికి అవకాశం వుందన్నారు. తమ కుటుంబం రాజకీయంగా ఎదగడానికి సహకరించిన ప్రజలందరికీ, తాను ఈ స్థితికి రావడానికి కారణమైన తన తండ్రి రమణారెడ్డికి రుణపడి ఉంటానని అన్నారు. తిరుపతి పార్లమెంట్ సభ్యులు ఎం గురుమూర్తి మాట్లాడుతూ 2.6 కోట్ల వ్యయంతో సబ్ స్టేషన్ నిర్మించారని దీనివల్ల మండలంలోని తోడేరు, నందివాయి అయ్యగారి పాలెం, శాంతినగర్, రత్నగిరి వీవర్స్ కాలనీ, తదితర గ్రామాల ప్రజలు నాణ్యమైన విద్యుత్ పొందుతారని ఆయన అన్నారు. విద్యుత్ సమస్యలు లేకుండా నిరంతరం విద్యుత్ సౌకర్యం అందు తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ. వెంకటసుబ్బయ్య, ఈ.ఈ రామకృష్ణా రెడ్డి, డి ఈ సురేందర్ రెడ్డి , ఎ ఇ.దారా భాస్కర్, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ , స్థానిక నాయకులు, విద్యుత్ శాఖ ఇంజనీర్లు పాల్గొన్నారు.

అల్లూరి ఒక మహోజ్వల శక్తి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అని శ్రీరామరాజు చారి టబుల్ ట్రస్టు చైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు పేర్కొ న్నారు. ఆదివారం నెల్లూరు బి.వి.నగర్ లోని ట్రస్టు కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులైన అనుచరులతో చాలా పరిమిత వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీ కొన్నాడని వివరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత ఉపకార్మిక కమీషనర్ రాచపాలెం రఘు మాట్లాడుతూ సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కోసమే తన ప్రాణాలను అర్పించిన యోధుడని ఆయన సేవల్ని కొనియాడారు. ఈకార్యక్రమంలో గౌతమ బుద్ధ వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థపాక అధ్యక్షులు అరవ రాయప్ప, ట్రస్టు సెక్రటరి కె.మురళీమోహన్ రాజు, అల్లూరి రాజేష్ రాజు ఎమ్.రామయ్య, రాజారెడ్డి పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా సీతారామ కళ్యాణం

విశాలాంధ్ర - నెల్లూరు: చక్రాల వారి ట్రస్ట్ ఆదిశంకర ధ్యాన మందిర కమిటీ ఆధ్వర్యంలో ఆదిశంకర ధ్యాన మందిరంలో ఆదివారం సీతారామ కళ్యాణం ఎంతో కమనీయంగా పోత రాజు హేమంత్ కుమార్ శర్మ జరిపారు. వివాహ కార్యక్రమం మధ్య లో భాగవత, రామా యణం, శంకర విజయం ఘట్టాలను కళ్యాణంకు అనుసంధానం చేసి విశ్లేషిస్తూ మనో రంజకంగా కళ్యాణ క్రతువు జరిపారు. ఇనమడుగు సత్యానంద ఆశ్రమ వాసి పురుషోత్తమ తీర్థ స్వామి, మాచవోలు కోటేశ్వరశర్మ, స్వయంపాకుల శ్రీనివాసులు, ఉచ్చి భువనేశ్వరీ ప్రసాద్, డాక్టర్ పిట్టి భారతి, డాక్టర్ నంబూరి రాజేంద్రప్రసాద్, డాక్టర్ కేవీయస్ రాజు, మన్నేపల్లి గిరిజ రాయల్, సూపర్ మార్కెట్ అధినేత సభ్యులు, ధర్మకర్తలు సుభద్రా దేవి చక్రాల వేంకట లక్ష్మీ నరసింహం, చక్రాల ఆనంద కుమార్ నిర్వహించారు.

డయల్ యువర్ కమిషనర్..
స్పందన వేదికను సద్వినియోగం చేసుకోవాలి
- కమిషనర్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేష న్: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహి స్తున్న స్పందన కార్యక్ర మంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందా లని కమిషనర్ వికాస్ మర్మత్ ఆకాం క్షించారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యా లయంలో జరిగే స్పందన వేదికలో ప్రజలు వారి సమస్యల పరిష్కా రం కోసం 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమంలో భాగం గా ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు 0861-2355678 నెంబరుకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యాలయంలో కమిషనర్‌ను నేరుగా కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు.

వైద్య ఖర్చులకు ప్రవాస భారతీయుల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండలం పడమటి నాయుడు పల్లి గ్రామానికి చెందిన టైలర్ షేక్ హుస్సేన్ బాష గత నెలలో బ్రెయిన్ స్ట్రోక్ కి గురై కాళ్లు చేతులు చచ్చు పడిపోయి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయాన్ని ఉపాధ్యాయులు ఇస్మాయిల్ ద్వారా తెలుసుకున్న ప్రవాస భారతీయులు డా.ఓబుల్ రెడ్డి వారి సోదరు లు శ్రీనివాసులు రెడ్డి, డా.కేశవరెడ్డి వెంటనే స్పందించి వైద్యులతో మాట్లాడి అత్యవసర వైద్య చికిత్స అందేలా కృషి చేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం నేడు వారికి 25 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని సుజాతమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బంకా శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రవాస భారతీయుడు శ్రీనివాసులు రెడ్డి ఫోన్ ద్వారా మాట్లాడుతూ తమ ప్రాంతంలో చదువు లో చక్కగా రాణిస్తూ స్తోమత లేక చదువు కోలేని విద్యార్థులకు, వైద్య పరంగా ఇబ్బందులకు గురయ్యే వారికి తమ వంతు సహాయం చేయడా నికి ఎప్పుడూ ముందుంటామని అన్నారు.హుస్సేన్ భాష కుటుంబానికి రాబోయే రోజుల్లో కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇస్మాయిల్, విజయభాస్కర్ రెడ్డి,కలిశెట్టి రాజేంద్ర కుమార్ పాల్గొన్నారు.

మా భూములు కాజేయాలని చూస్తున్నారు.. రైతు ఆరోపణ

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండలం గుడిపా డు పంచాయతీకి చెందిన కొంద రు టిడిపి నాయకులు వారి అనుచరులు తమ భూములు కాజేయాలని ప్రయత్నిస్తున్నారని భూ యజమాని చల్లా సాయి యాదవ్ ఆరోపించారు. ఆదివారం రైతు సాయి యాదవ్ పోలీసుల సహకారంతో వారి పొలాలను దున్నించారు. ఈ సందర్భంగా రైతు సాయి యాదవ్, వారి బంధు వులు విలేకరులతో మాట్లాడుతూ 2010 లో తన తండ్రి గుడిపాడు పంచాయతీ పరిధిలో కొత్తపల్లి వద్ద భూములు కొన్నారని తెలిపారు. ఆ భూములను రిజిస్టర్ చేయించు కున్నామని తెలిపారు. తాము ప్రకాశం జిల్లాలో నివాస ముంటున్నామని తెలిపారు. తాము గ్రామంలో లేనందువల్ల తమ భూములను కొట్టేయా లన్న దురుద్దేశంతో టిడిపికి చెందిన హజరత్తయ్య, పెంచలయ్య, సుబ్బారావు, నాగయ్య, కోటేశ్వరరావు, తదితరులు దొంగ అగ్రిమెంట్లు సృష్టించి తమ భూములు కా జేయాలని చూశారన్నారు. అయితే కోర్టుకు వెళ్లడంతో అక్కడ పూర్తి స్థాయిలో విచారణ జరిపి తీర్పు ఇచ్చారని తెలిపారు. భూములు తమవేనని తీర్పు ఇచ్చిందన్నారు. అందువల్ల తా ము పోలీసుల సహకారంతో భూములు దున్నుకుంటు న్నామని తెలి పారు. కోర్టు తీర్పులు జీర్ణించుకోలేని టిడిపి నాయకులు హజరత్ అ య్యా వారి అనుచరులు తమను అడ్డగించే ప్రయత్నం చేస్తారన్న భయం తో పోలీసులును ఆశ్రయించామని తెలిపారు. ఏఎస్ పేట ఎస్ఐ నరేష్ వారి సిబ్బంది తమకు భద్రత కల్పించారని తెలిపారు.

అపుస్మా ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలతోఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర బ్యూ రో- నెల్లూరు: నెల్లూరు జిల్లా ఆత్మ కూ రులో అపుస్మా ప్రైవే ట్ స్కూల్స్ వారి ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ ఉపాధ్యా య ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రా రెడ్డిలకు ఆత్మీయ సన్మాన జరిగింది. ఎమ్మెల్సీగా చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు చేస్తున్న సేవలను పలువురు అపుస్మా నాయకులు వివరించారు. ఉపాధ్యాయుల సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్న చంద్రశేఖర్ రెడ్డి లాంటి మంచి వ్యక్తి టీచర్లకు అండగా ఉండటం మన అదృష్టం మని వారు కొనియా డారు. అనంతరం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులకు అండగా సేవలందించడం సంతో షం గా ఉందని తెలిపారు.ఇప్పటికే ప్రభుత్వ సహకారంతో ప్రభుత్వ ఉపాధ్యా యులకు, ప్రైవేట్ విద్యా సంస్థలకు సంబంధించిన కొన్ని సమస్యలను పరిష్కరించారన్నారు. ఉపాధ్యాయులు తనపై చూపిస్తున్న ఆదరాభి మానాలు ఎన్నటికీ మర్చిపోలేనన్నారు. భవిష్యత్‌లో ఉపాధ్యా యులకు ఎలాంటి సమస్య వచ్చినా వారికి అండగా ఉంటూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా అపుస్మా నాయకులు, ఉపాధ్యాయులు, ఎమ్మెల్సీలు చంద్రశేఖర్‌రెడ్డి, రామచంద్రా రెడ్డిని సన్మానించారు.

సీనియర్ జర్నలిస్టు మృతి



విశాలాంధ్ర -ఉదయగిరి: స్థానికంగా ఓ పత్రికలో విధులు నిర్వహి స్తూ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం సాయంత్రం సీనియర్ జర్నలిస్ట్ పెనుబర్తి మల్లికార్జున్ (50) మృతి చెందారు. అతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. అతని మృతి పట్ల నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపింది.

ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అల్లూరి సీతారామ రాజు వర్ధంతిని పురస్కరించుకుని నెల్లూరు పాత మున్సిపల్ ఆఫీసులోని వృద్ధుల ఆశ్రమ ఆవరణలో ప్రత్యేక వైద్య శిబిరం ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి తెలిపారు. ఆదివారం అల్లూరి సీతారామరాజు 100 వ వర్ధంతిని పురస్క రించుకుని జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం, సి.పి.అండ్ పి.హెచ్. పి.డబ్ల్యూ.ఎ (పీఎంపీ) ఆధ్వర్యంలో సాధన ఆర్థోపెడిక్స్ వైద్యులు డా.పి.అశ్విన్ కుమార్, ఆకాష్ హాస్పిటల్ వైద్యులు డా.శ్రీవిద్య, మాధవ్ డయాబెటిస్ సెంటర్ టెక్నీషన్స్ శేషు, మురళి వారి సౌజన్యంతో మెగా ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుయూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్, ప్రముఖ న్యాయవాది పి.రమాదేవి, విశ్రాంత ఎయస్ఐ మహబూబ్ బాషా, పి.హెచ్.పి జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాసు, జి.పెంచలయ్య, వై.సత్య నారాయణ, ఎ.రాజశేఖర్, ఆశ్రమ నిర్వాహకులు సుందరం తదితరులు హాజరయ్యారు. ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు ప్రజలకు అత్యంత ప్రయోజనకరంగా ఉన్నాయన్న పరవస్తు నాగసాయి సూరి, ప్రజలు పూర్తిస్థాయిలో వీటిని వినియోగించుకున్నప్పుడే ఇలాంటి కార్యక్రమాల వెనుక జరిగే కృషికి ఫలితం ఉంటుందన్నారు. ముఖ్యంగా చాలా మంది మందులు వాడే విషయంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తారని, అలాంటి వాటికి తావు ఇవ్వకుండా వైద్యులు సూచించిన మందులు, సూచించిన విధంగా తీసుకోవాలని తెలిపారు. ఇలాంటి కార్యక్ర మాల ప్రయోజనం ప్రజలు వాటిని వినియోగించు కున్నప్పుడేనన్న జయప్రకాష్, ఆరోగ్యం పట్ల అవగాహనతో పాటు వైద్యుల సూచనల పట్ల ఆచరణ కూడా అత్యంత ఆవశ్యకమని తెలిపారు. వైద్యులు సూచించిన మందులు వాడి, మన ఆరోగ్యాన్ని కాపాడు కోవటమే వారికి ఇచ్చే నిజమైన గౌరవమని తెలిపారు. తమ విలువైన సమయాన్ని పేదల కోసం వినియోగిస్తున్న వైద్యులకు ఆయన అభినందనలు తెలిపారు. పీడిత ప్రజల అభ్యున్నతి కోసం వందేళ్ల క్రితమే కృషి చేసిన అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భం గా ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయటం ఆనందదాయకమన్న రమాదేవి, ఇలాంటి కార్యక్రమాల ద్వారా అల్లూరి సీతారామరాజుకి నిజమైన నివాళిని సమర్పిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించటంతో పాటు మందులను ఉచితంగా అందజేశారు. అనంతరం పీఎంపీ సభ్యులు అక్కడ ఉన్న వృద్ధులకు, పిల్లలకు పండ్లు,బిస్కెట్స్ పంపిణీ చేశారు.

మానసిక వికలాంగులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ఉదయగిరి నియోజకవర్గం జై గౌడా ఉద్యమం అధ్యక్షులు పంది మాల్యాద్రి గౌడ్, గౌడ్ మిత్రులు కలిసి గురువారం బోగోలు మండలం ముంగమూరు గ్రామంలో ఉన్న భవాని ఎడ్యూ కేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం నిర్వాహకులు డాక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు, భవానిలను ఘనంగా సన్మానించారు. గత పది రోజుల క్రితం కలిగిరిలో మూగ, చెముడుతో ఉన్న తన వారి నుండి తప్పిపోయి తిరుగుతున్న పెద్దమ్మను చేర దీసిన విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకుని ఆదరణ కేంద్రం వచ్చి భవాని, సింహాద్రిల సేవను చూసి సంతోషంగా వారిని అభినందించారు. అనంతరం అనాథ ఆశ్రమంలో ఉన్న మానసిక వికలాంగులు 35 మందికి ఉచితంగా దుప్పట్లు, అన్నదానం నిర్వ హించారు. మాల్యాద్రి గౌడ్ జై గౌడా ఉద్యమం అధ్యక్షులు పదవి చేపట్టి నప్పటి నుండి మండల కేంద్రమైన కలిగిరిలో ఎస్టీలకు, పారిశుధ్య కార్మికులకు, దుప్పట్లు పంపిణీ చేయడం, ప్రాథమిక పాఠశాలలో చిన్న పిల్లలకు బుక్స్, పెన్స్, బిస్కెట్ ప్యాకెట్లు ఇవ్వడం, వేసవి కాలంలో చలి వేంద్రాలు ఏర్పాటు చేసి తాగు నీరు అందించడం, దాతలు ద్వారా 15 రోజుల నుండి మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. ఆయన చిన్న సంపాదనతో ఎవ్వరిని ఆశించకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలు మన్ననలు పొందుతున్నారు.

కాకర్ల ఆర్థిక సాయం

విశాలాంధ్ర -ఉదయగిరి: స్థానిక నియోజకవర్గ పరిధిలోని వింజమూరు మండలంలో వివిధ గ్రామా లలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి నియోజ కవర్గ టిడిపి నాయకులు కాకర్ల చారి టబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. నంది గుంట ఎస్సి కాలనీకి చెందిన కొంగి రత్తమ్మ కుటుంబంలో ముగ్గురు మతిస్థిమితం లేని మగ పిల్లలకు రూ 20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. జువ్విగుంటపల్లిలో పలువురు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారికి ఆర్థిక సాయం అందజేసి అన్ని విధాల మీకు సహాయ సహకారాలు అందిస్తానని ఆయా కుటుంబాలకు హామీ ఇచ్చారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో గ్రామాలను పర్యటించి అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకుంటూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సాయం చేస్తున్నానని తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల లో మేలుకొని ఉన్న సమస్యలపై గ్రామ పెద్దలను అడిగి తెలు సుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ఎస్సీ సెల్ కన్వీనర్ గంగపట్ల వెంగయ్య జిల్లా క్రిస్టియన్ మైనార్టీ కార్యవర్గ సభ్యులు భూదాల లక్ష్మణ్, గ్రామ సీనియర్ నాయకులు , గంగ పట్ల వెంగయ్య, ఓబయ్య, గ్రామ ఎస్సీ సెల్ కన్వీనర్ గంగ పట్ల సాల్మన్, గ్రామ రైతు అధ్యక్షులు గంగ పట్ల వెంకటరమణయ్య, గ్రామ కమిటీ కార్యవర్గ సభ్యులు భూదాల ప్రసాద్, గ్రామ కమిటీ సభ్యులు చంచల వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - నెల్లూరు :కరేడు పంచాయతీ పరిధిలోని టెంకాయ చెట్ల పాలెం గ్రామం లో విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి చెందాడు ఉలవపాడు పోలీసుల కథనం మేరకు.. టెంకాయ చెట్ల పాలెం గ్రామానికి చెందిన కోటం గారి చిన్న కోటయ్య (52)ఆదివారం ఉదయం స్నానం చేయడానికి తన ఇంటిలోని నీళ్ల మోటర్ ఆన్ చేయగా అది ఆన్ కాలేదు ఏమైందో చూద్దామని విద్యుత్ వైర్లను చెక్ చేస్తుండగా వైర్ల మధ్యలో ఉన్న జాయింట్ తన చేతికి తగిలి పడిపోవడం జరిగింది హుటాహుటిన ఉలవపాడు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించినట్లు ధృవీకరించారు. ఉలవపాడు ఎస్ఐ త్యాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

జగన్ మోహన్ రెడ్డి ఏపీని డ్రగ్స్ంధ్రప్రదేశ్‌గా మార్చేశారు: టిడిపి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:జగన్ రెడ్డి రాష్ట్ర యువతను గంజాయి, మాదకద్రవ్యాలకు బానిసలుగా మార్చేశారని టిడిపి నాయకులు రాజానాయుడు, సాబీర్ ఖాన్లు విమర్శించారు. నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు 'మద్యం మత్తు వద్దు.. ఉద్యోగాలే ముద్దు..' అన్న నినాదంతో నెల్లూరు రూరల్ లోని వేదయపాలెం సెంటర్‌లోని నల్లపరెడ్డి విగ్రహం నుండి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు నిరుద్యోగులతో కలిసి టీడీపీ నాయకులు ఆదివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డికి వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రాజా నాయుడు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ను డ్రగ్స్ంధ్రప్రదేశ్‌గా మార్చేశారని, ఏటా జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తానన్న దొంగ హామీతో ఆయన ముఖ్యమంత్రి అయ్యారని, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రాకతో రాష్ట్ర యువతకు దరిద్రం పట్టిందని విమర్శించారు. చంద్రబాబు హయాంలో అభివృద్ధి పథంలో నడుస్తున్న రాష్ట్రాన్ని జగన్ మోహన్ రెడ్డి దౌర్భాగ్య పరిస్థితుల్లోకి నెట్టేశారని ఒక వ్యక్తి రాష్ట్రాన్ని నాశనం చేస్తాడని జగన్ మోహన్ రెడ్డి నిరూపించారన్నారు. జగన్ మోహన్ రెడ్డి అసమర్థుడని గ్రహించి ఇటీవల కాలంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు మంచి తీర్పు ఇచ్చారని జగన్ మోహన్ రెడ్డి ఇకనైనా మేల్కొని తాడేపల్లి నుంచి బయటికి వచ్చి అభివృద్ధి సంక్షేమం రెండిటిని చేయాలని సూచించారు. జగన్మోహన్ రెడ్డి సంక్షేమం పేరుతో దొంగ బటన్లు నొక్కుతున్నారని ఇకనైనా దొంగ బటన్ లో నొక్కడం మానేసి ప్రజలకు పూర్తి స్థాయిలో సంక్షేమం అందజేయాలన్నారు. రాబోవు రోజుల్లో అందరం కలిసికట్టుగా పని చేసి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పార్లమెంటు అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి రైతులు సుభిక్షంగా లేరని విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేని స్థితిలో ఉన్నారని బడుగు బలహీన వర్గాలు సంతోషంగా లేరని వైసీపీ జగన్మోహన్ రెడ్డి రూపంలో ఆంధ్ర రాష్ట్రానికి శని దాపురించిందని పేర్కొన్నారు. ఆంధ్రలో యువతను గంజాయి మదక ద్రవ్యాలకు బానిసలుగా మారుస్తున్నారని రాష్ట్రానికి పరిశ్రమలు తేవడంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో జగన్మోహన్‌రెడ్డి విఫలమయ్యా రని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కాదని కహోని గోవర్ధన్ రెడ్డి అని, ఆయన చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, మతిస్థిమితం లేనిది చంద్రబాబు కు కాదని జగన్మోహన్ రెడ్డికి 2019లో ఇచ్చిన హామీలను మరిచారన్నారు. చంద్రబాబు, లోకేష్ లను పదేపదే విమర్శిస్తే పేపర్లో పడతారేమో గానీ ప్రజల్లో విశ్వాసం కోల్పోతారని, ఇకనైనా మంత్రి గోవర్ధన్ రెడ్డి ఒళ్ళు దగ్గరపెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య, పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు భూలక్ష్మి, పెంచల నాయుడు, జలదంకి సుధాకర్, కంటే సాయిబాబా, ఆసిఫ్ పాషా, అల్లాబక్షు, శివాచారి, పూడి ఆనంద్ బాబు, అస్లం, ఖదీర్ దావూద్, ప్రసాద్ నాయుడు, అనిల్ బాబు, ఉయ్యాల జగన్మోహన్, సుబ్బరాజు, బాల సిద్ధయ్య, నవీన్, సుబ్రహ్మణ్యం, బాలకృష్ణ యాదవ్, ఇలియాస్, మునాఫ్, అస్లాం, ఇబ్రాయిల్, అఫ్జల్, కరిముల్లా, హరీష్, బట్ట ప్రమీల, మిర్చి రవి, వెంకట శేషు, పెంచలయ్య, సింహాద్రి, రమేష్ నాయుడు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ నరసింహం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: తపాలా శాఖ సామాన్యులకు ప్రత్యేక సేవలు అందుబాటులో కి తీసుకొని వచ్చింది. పేద మధ్య తరగతి వారితో పాటు ప్రజలంతా నగదు పొదుపు చేసుకోవడానికి ప్రత్యేక సేవలు సద్వినియోగం చేసుకునే అవకాశం కల్పించారు. కేంద్రం ప్రజలను దృష్టిలో ఉంచుకొని నూతన పథకానికి శ్రీకారం చుట్టింది . దీంతో తక్కువ వ్యయంతో ప్రమాద బీమా చేసుకునే యువకులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకుంటున్నారు. 166ఏళ్ల చరిత్ర కలిగిన తపాలాశాఖ సమాచార రంగంలో వెన్నెముక అయి నిలిచి దేశ సామాజిక ఆర్థిక రంగాలలో ప్రముఖపాత్ర వహించింది.

18 ఏళ్ల నుండి 65ఏళ్ల లోపు..

18 ఏళ్ల నుండి 65 ఏళ్ల లోపు వ్యక్తులు ఈ బీమా పొందవచ్చు. ప్రతి సంవత్సరం 399 రూపాయలు చెల్లిస్తే బీమా చెల్లించిన వ్యక్తి ప్రమాదవ శాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు ఆ కుటుంబానికి అందజేస్తారని అయ్యవారి పల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ప్రగడ నరసింహం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ పోస్ట్ మెన్ బీ పీ ఎం ద్వారా కేవలం 70 రూపాయలు చెల్లిస్తే మీ ఇంటి వద్దే జీవన ప్రమాణ పత్రం పొందవచ్చు. పోస్టాఫీస్ కేంద్రంలో అట ల్ పించన్ యోజన, సుకన్య సంవృద్ధి యోజ న, ఆధార్ సేవలు భవిష్యత్తులో భద్రత స్పీడ్ పోస్టు సేవలు మైస్టాంపు, జన్ సురక్ష యోజన పథకం పలు పథకాలను తపాలా శాఖలో ప్రవేశ పెట్టింద ని తెలిపారు.

సేవలు సద్వినియోగం చేసుకోవాలి..

తపాలా శాఖ ప్రత్యేక సేవలు అందుబాటులోకి తీసుకొని వచ్చింది. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తక్కువ వ్యయంతో నగదు పొదుపు చేసుకొనే అవకాశం ఉందని అయ్యవారి పల్లి బ్రాంచ్ పోస్టు మాస్టర్ ప్రగడ నరసింహం తెలిపారు.